MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ THE మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

మంగళవారం 19 -8-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ.

**సంగారెడ్డి జిల్లా:** జిల్లాలో పడుతున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్లు సింగూరు ప్రాజెక్టు నుండి సాగునీటి సరఫరా, ప్రాజెక్టు భద్రత ఏర్పాట్లు , వరద ఉధృతి, జిల్లాలో ఎరువుల సరఫరా, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల పై , జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ, సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... జిల్లాలో డెంగ్యూ ,మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని మంత్రి ఆదేశించారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ ,చికెన్ గున్యా ,మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా జిల్లాలోని 632 గ్రామపంచాయతీలో పెద్ద పంచాయతీలు చిన్న గ్రామాలు అన్న తేడా లేకుండా,అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీవోలు పంచాయతీ కార్యదర్శులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో పారిశుధ్య సమస్య తలెత్తకుండా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు .



## చివరికి ఆశలు

### వారంలో రోజులుగా భారీ వర్షాలు

### వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతన్నలు

### ఈ నెల 15 వరకు వరి నాట్లకు అవకాశం

### ఆరుతడి పంటలకు జీవం

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** రుతుపవనాలు మే నెలాఖరులోనే రాగా, వానాకాలం ముందస్తుగా మురిపించింది. ఆ తరువాత మోస్తరుతో పాటు చిరుజల్లులే కురిశాయి. దీంతో రైతులు ఎన్నో ఆశలతో వానాకాలం సాగుపనులు ప్రారంభించారు. అయితే ఆ తరువాత ఆశించిన స్థాయిలో భారీ వర్షాలు లేకపోవడంతో సాగుపై ప్రభావం పడింది. దీంతో ఇప్పటివరకు సాగు సగమే అయింది. వానాకాలంలో 4.40లక్షల ఎకరాల సాగు అంచనాకు ఇప్పటివరకు 3,23,152 ఎకరాల్లో రైతులు పలు పంటలు సాగుచేశారు. తాజాగా, వారం రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండటంతో సాగు పనులు ముమ్మరమయ్యాయి.జిల్లాలో ప్రధాన పంట వరి. ఏటా వానాకాలం, యాసంగిలో అధిక మొత్తంలో వరినే రైతులు సాగుచేస్తున్నారు. వరి తరువాత రైతులు అధికంగా పత్తి సాగుచేస్తున్నారు. అయితే వానాకాలం ప్రా రంభమై రెండు నెలలు గడిచినా ఇంతకాలం భారీ వర్షాలు లేక చెరువులు, కుంటలు నిండలేదు. ఈ నేపథ్యంలో సాగు విషయం లో ముందుకు వెళ్దామా? లేదా? అనే సందిగ్ధంలో రైతులు ఉన్నా రు. గతనెల క్రితం వరకు ఎక్కడా చెరువులు, కుంటలు నిండకపోవడంతో బోరుబావులు ఉన్న రైతులు, మూసీ పరివాహక ప్రాంతంలోని రైతులు మాత్రమే వరి సాగుచేశారు. చెరువులు, కుంటల కిం ద ఆయకట్టు సాగుకు నోచుకోలేదు. దీంతో రైతులు రెండు నెలలు గా భారీ వర్షాల కోసం ఎదురుచూశారు. కాగా, వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల్లో ఆశలు రేకెత్తాయి.వారం క్రితం వర కు కూడా జిల్లాలో సాధారణ వర్షపాతం కూడా నమోదుకాలేదు. ప్రస్తుతం జిల్లాలోని యాదగిరిగుట్ట, రాజపేట మండలాలు

## 12 ఏళ్ల బాలిక దారుణ హత్య

### కూకట్‌పల్లిలో ఘటన.. సీసీ ఫుటేజీని పరిశీలిస్తున్న పోలీసులు

### గుర్తు తెలియని దుండగుడు పొడిచి చంపాడని అనుమానం

### తల్లిదండ్రులు పనికి వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా బాలిక

### మధ్యాహ్నం తండ్రి వచ్చేసరికి రక్తపు మడుగులో మృతదేహం

2లో

# 12 ఏళ్ల బాలిక దారుణహత్య

మూసాపేట, ఆగస్టు 18 : పట్టపగలు ఇంట్లోకి చొరబడి గుర్తుతెలియని వ్యక్తులు పన్నెండేండ్ల బాలికను దారుణంగా పొడిచి చంపారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఈ బాలికను క్రూరంగా చంపాల్సిన అవసరం ఎవరికొచ్చింది, దొంగలా? తెలిసిన వారా? అనే విషయంపై దర్యాప్తు సాగుతున్నది. ఘటన స్థలంలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో హంతకులు ఈజీగా అక్కడి నుంచి తప్పించుకుపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంగీత్‌నగర్‌లో జరిగిన ఈ ధారుణ ఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ముక్తక్యాసరం ప్రాంతానికి చెందిన రేణుక, కృష్ణ దంపతులు కూకట్‌పల్లిలోని సంగీత్‌నగర్‌లో నివాసముంటున్నారు. గత రెండేండ్లుగా అక్కడ ఓ అపార్టుమెంట్‌లోని పెంట్‌హౌస్‌లో కిరాయికి ఉంటున్నారు. ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా, కృష్ణ బైక్‌మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు సహస్ర(12), కొడుకు సద్విన్ ఇద్దరు పిల్లలు. సహస్ర కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నది. సోమవారం ఉదయం 9 గంటలకు సద్విన్‌ను స్కూల్‌కు పంపి దంపతులిద్దరు తమ విధులకు వెళ్లారు. సహస్ర స్కూల్‌కు సెలవు కావడంతో ఇంట్లోనే ఒంటరిగా ఉంది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కుమారుడికి లాంచ్ బాక్స్ తీసుకెళ్లేందుకు కృష్ణ ఇంటికి వచ్చాడు. ఇంటి తలుపులు తెరిచేసరికి బెడ్రూంలో బెడ్‌పై పొట్టపై. ఛాతిపై కత్తి పోట్లతో బాలిక విగత జీవిగా పడి ఉండటాన్ని గమనించాడు. వెంటనే కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. విషయం తెలుసుకున్న తల్లి రేణుక ఇంటికి వద్దకు చేరుకొని కూతురి దారుణ హత్యను చూసి సొమ్మసిల్లి పడిపోయింది. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఉన్న సీసీ కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించారు. డాగ్‌స్కాడ్, క్లూస్‌టీమ్‌తో ఆధారాలను సేకరించారు. బాలిక ఒంటిపై మూడు కత్తిపోట్లు ఉన్న పోలీసులు గుర్తించారు. వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలిని బాలానగర్ డీసీపీ సురేష్‌కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, సీఐ వెంకట సుబ్బారావులు పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు.

**ఎవరు హంతకులు**

ఇంట్లో పెంట్‌హౌస్‌లో బాలిక ఒంటరిగా ఉన్నదనే విషయం ఎవరికి తెలుసు? దొంగ తనానికి వచ్చిన వాళ్లు ఇంట్లో ఉండే సామగ్రిని అపహరిస్తారు..కానీ.. ఇక్కడ ఇంట్లో చోరీ జరుగలేదని ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. కేవలం బాలిక ఒంటరిగా ఉందనే విషయాన్ని తెలుసుకున్న వాళ్లే ఈ దారుణానికి ఒడిగట్టారని పోలీసులు బావిస్తున్నారు. సీసీ కెమెరాలు ఇంటి వద్ద పనిచేయడం లేదని పోలీసులు గుర్తించారు. అంటే సీసీ కెమెరాలు పనిచేయడం లేదనే విషయం అక్కడ ఉండే తెలిసిన వారికే అవగాహన ఉండే అవకాశాలున్నాయని పోలీసులు భావిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలలో గొడవలు, పాత పగలు, వివాహేతర




సంబంధాలతోనే ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతుంటాయి. ఆగంతకులు బాలికపై అఘాయిత్యానికి యత్నించడం దానికి బాలిక అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఆ విషయం బయటకు చెబుతుందని హత్యచేశారా? ఆయా కోణాలలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగానే మృతురాలి కుటుంబ సభ్యుల నేపథ్యాన్ని పోలీసులు ఆరా తీస్తున్నారు. దాంతో పాటు తరుచు ఎవరు అక్కడికి వచ్చిపోతుంటారు. ఆ అపార్టుమెంట్‌లో ఉన్న వారు, ఇంటి యజమాని, ఆ అపార్టుమెంట్ వద్దకు వచ్చిపోయే వారి వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. పెంట్‌హౌస్‌లో ఉండే వారి గూర్చి చుట్టూ పక్కల వారికి ఎక్కువ తెలిసి అవకాశాలు తక్కువ. అయితే పక్కాగా సమాచారం ఉన్న వారే ఈ దారుణానికి ఒడిగట్టి ఉంటారని పోలీసులు అనుమానిస్తూ ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ఇదిలాఉండగా తండ్రిపై కూడా అనుమానాలు వ్యక్తం కావడంతో ఆయన ఆరోపణలు ఖండించారు.

**ఒంటరిని చూసి చంపారు: తల్లి, రేణుక**

నా కూతురు కేంద్రీయ విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్నది. సోమవారం స్కూల్ లేకపోవడంతో ఇంట్లో ఒంటరిగా ఉంది. మేం ఇంట్లో లేనప్పుడు గతంలోనూ బాలిక ఒక్కతే ఉండేది. పాపను ఒంటరిగా చూసి చంపారు..పాపను చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలి. నా కొడుకు స్కూల్ నుంచి బాక్స్ తీసుకురాలేదని స్కూల్ నుంచి ఫోన్ రావడంతో, బాక్స్ తీసుకోవడానికి నా భర్త ఇంటికి వచ్చి చూడడంతో పాప రక్తమడుగుల్లో పడి ఉంది. మాకు ఎవరితోనూ విభేదాలు లేవు.

**మా పాప భయపడదు: తండ్రి , కృష్ణ**

నాకు ఒక్కతే కూతురు నా మీద ఎందుకు అనుమానం వస్తుంది. నా కూతురిని నేను ఎందుకు చంపుతాను. ఎంత అన్యాయం నా పాను ఇంత దారుణంగా చంపారు. హంతకులను చంపితేనే మాకు మనశాంతిగా ఉంటుంది. మా పాప భయపడదు. ఒక్కతే అయినా ఇంట్లో ఉంటుంది, ఇంత దారుణంగా చంపాడు%ొ% వాడు మనిషికాదు. నాగారంలోనూ.. కీసర: నాగారంలోని జ్యోతి రిహబిటేషన్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కీసర సీఐ ఆంజనేయులు కథనం ప్రకారం.. వినాయక్‌నగర్‌లో నివాసముండే కృష్ణ మద్యానికి బానిసయ్యాడు. దీంతో అతడి కుటుంబసభ్యులు నాగారం ఎస్వీనగర్‌లో ఉండే జ్యోతి రిహాబిటేషన్ సెంటర్‌లో చేర్పించారు. కాగా, తాను ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని, తొందరలోనే ఇంటికొస్తానని కృష్ణ తన భార్యతో చెప్పాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం సెంటర్ యజమాని భాను అనే వ్యక్తి కృష్ణ కుమార్తెకు ఫోన్ చేసి 'మీ తండ్రి చనిపోయాడ'ని సమాచారం ఇచ్చాడు.

# చివరికి ఆశలు

మిన హా అన్నిచోట్ల భారీ వర్షాలు కురిశాయి. ఈ సీజన్‌లో జిల్లా సాధార ణ సగటు వర్షపాతం 288.3మిల్లీమీటర్లకు ఇప్పటి వరకు 429.8 మి.మీ వర్షపాతం నమోదైంది. అయితే ఈ నెల 15వ తేదీ వరకు నాట్లు వేసుకోవచ్చని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుత వర్షాలతో భూగర్భజలాలు పెరగడంతో సాగుకు ఢోకా లేద ని రైతులు నాట్లకు సన్నద్ధమవుతున్నారు. దీంతో రెండు, మూడురోజులుగా జిల్లా వ్యాప్తంగా నాట్లు ఊపందుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఆరుతడి పంటలకు జీవం వచ్చింది. జూలైలో నాటిన పత్తితో పాటు జొన్న, కూరగాయల పంటలకు సరిపడా వర్షాలు, నీరులేక నోర్లు వెళ్లబెట్టాయి. తాజాగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆరుతడి పంటలు పచ్చగా మారాయి. పత్తి ఏపుగా పెరుగుతోంది. మరోవైపు వర్షాలు కురుస్తాయన్న ఆశలు లేకపోవడంతో చాలా మంది రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గుచూపారు. బోర్లు ఉన్న రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారు. జిల్లాలో కూరగాయల సాగు సాధారణ విస్తీర్ణం 23వేల ఎకరాలు కాగా, ఈ సీజన్‌లో రైతులు 25వేల ఎకరాల్లో కూరగాయలు సాగుచేస్తున్నారు. సుమారు 2వేల ఎకరాలకు పైగా ఈ సీజన్‌లో అదనంగా రైతులు కూరగాయల సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గుచూపుతున్న నేపథ్యంలో చివరి దశలో భారీ వర్షాలు కురియడంతో వరి సాగువైపు మళ్లారు.



# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట స్ఫూర్తి బహుజనుల నాయకత్వ కీర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, పాపన్న గౌడ్ ఆశయాలను సాధించాలని, వారు ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనకల్ గౌడ సంఘం పెద్దలు, కల్లు గీత కార్మిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నవరాత్రులు, నిమజ్జనం ప్రశాంతంగా సాగాలి గణేశ్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావారణంలో పూర్తి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, మండపాల నిర్వాహకులు, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

# నవరాత్రులు, నిమజ్జనం ప్రశాంతంగా సాగాలి

గణేశ్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావారణంలో పూర్తి చేయాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. సోమవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులు, మండపాల నిర్వాహకులు, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 27న గణేశ్ చవితి.. సెప్టెంబర్ 5 న మిలాద్ ఉన్ నబీ.. 6న గణేశ్ నిమజ్జనం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. గతేడాది 13,472 గణేశ్ విగ్రహాలను ఏర్పాటు చేశారని సీపీ తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి గణేశ్ నవరాత్రులు, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేయాలని సీపీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండపాల వద్ద జాగ్రత్తలు.. పీఓపీతో చేసిన విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలన్నారు. నాణ్యమైన విద్యుత్ వైర్లతో ప్రమాదాలకు తావు లేకుండా నిపుణులైన వారితో విద్యుత్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. క్యూ లైన్లు.. పార్కింగ్ సదుపాయం కల్పించాలన్నారు. విగ్రహాలు చివరి రోజే కాకుండా 3, 5,7వ రోజులల్లో నిమజ్జనం జరిగేలా చూడాలన్నారు. ఇతర మతాలకు చెందిన కట్టడాలున్న చోట జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు లేకుండా చూసుకోవాలని స్వాగత తోరణాలు ఏర్పాటు చేసి సమస్యలు సృష్టించవద్దన్నారు.

# బహుజన యుద్ధ వీరుడికి నివాళులర్పించిన టీఆర్ఆర్ఎస్ కమిటీ

**బహుజన రాజ్యాధికారం కోసం సర్ధార్ పోరాటమే స్ఫూర్తి ? గోపి రజక**

**హైదరాబాద్, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ చిక్కడపల్లిలో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా సోమవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొలాస శ్రీనివాస్, నాయకులు ఉపేందర్ గౌడ్. ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ గోల్కొండ కోటను పరిపాలించిన బహుజన చక్రవర్తి యుద్ధ వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న. చిన్న నాటి నుండే అగ్రకుల పెత్తందారుల చేతిలో బానిసలుగా బ్రతకడం ఇష్టం లేక కొడితే గోల్కొండ కోటనే కొట్టాలని ధృఢ నిశ్చయంతో సబ్బ%శీ%డ వర్గాలకు చెందిన మంగలి మాసయ్య,కుమ్మరి గోవిందు, దూదేకుల పీర్ సాహెబ్ ఇలా 12 మందితో మొదలైన పాపన్న స%శీ%స్థానం 12000 సైన్యం తయారు చేసుకొని మొదట వరంగల్ కోటను ఆతర్వాత భువనగిరి కొటను తదనంతరం గోల్కొండ కోటను పాలించిన



యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ . ఆరోజుల్లోనే సబ్బండా వర్గాలను ఏకం చేసిన ఆయన అడుగుజాడల్లోనే నేటి ఎస్సీ,ఎస్టీ , బీసీలు రాజ్యాధికారం దక్కించుకునేల ఆధిపత్య అగ్రవర్ణాలపై మరో ఉద్యమం చేయాలని కోరారు.

# పంచాయతీలపై 'బకాయిల భారం'.. ఆపసోపాలు పడుతున్న కార్యదర్శులు

- **సర్పంచ్ ల పదవికాలం ముగిసాక అమాంతం పెరిగిన పని ఒత్తిడి**
- **నిధులు మంజూరు కాక ఆర్థిక ఇబ్బందుల్లో గ్రామ పంచాయతీలు**
- **ప్రజలకు మౌలిక సదుపాయాల కోసం సొంత ఖర్చులు వెచ్చిస్తున్న కార్యదర్శులు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** గ్రామాలభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పనిభారంతో సతమతమవుతున్నారు. రోజువారీ విధులతోపాటు మంజూరు అదనపు పనులతో వారు పని ఒత్తిడితో ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు మంజూరు కాకపోవంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆపై మరికొన్ని పంచాయతీల్లో అదనపు బాధ్యతలు స్వీకరించాల్సి రావడం మరింత పనిభారాన్ని పెంచుతోంది. వారి మాతృశాఖ విధులతోపాటు మరిన్ని విధులు నిర్వర్తించాల్సి రావడంతో పని ఒత్తిడి అమాంతంగా పెరుగుతోంది. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి పంచాయతీ కార్యదర్శులు ముందుండి పనిచేస్తున్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, తాగునీరు, పచ్చదనం పెంపు, వీధి లైట్ల ఏర్పాటు వంటి మౌలిక సుదపాయాలను ప్రజలకు అందిస్తున్నారు. ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్న కార్యదర్శులు స్థానిక సమస్యలను పరిష్కరించడంలో నిధులు విడుదల కాక చేతులు ఎత్తేస్తున్నారు. వారి వేతనాలు సర్దుబాటు అయ్యే వరకు సొంత ఖర్చులు వెచ్చిస్తున్నారు. పెద్ద సమస్యలు పరిష్కరించాలంటే బిక్క మొహాలు వేస్తున్నారు. ఇంత పనిభారంతో కొట్టుమిట్టాడుతున్న కార్యదర్శులకు ప్రభుత్వం అండగా నిలిచి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని పలుగురు అభిప్రాయపడుతున్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం సహా రోజు వారీ పనులతో గ్రామ కార్యదర్శులు బిజీబిజీగా ఉంటున్నారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి లైట్ల ఏర్పాటు, నర్సరీల్లో మొక్కల పెంపకం, ఇంటి పన్నుల వసూళ్ల







బాధ్యత పంచాయతీ కార్యదర్శులపైనే ఉంది. వీటిని సక్రమంగా నిర్వర్తించడానికే ఆపసోపాలు పడుతున్న కార్యదర్శులపై సర్వే పనులతో ప్రభుత్వం పనిభారం పెంచుతోంది. వీటికి తోడు తాజాగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కార్యదర్శుల నెత్తిన పెట్టింది. రోజూ చేసే పనులతో పనిభారం మోస్తున్న కార్యదర్శులకు సర్వే విధులు మరింత పని ఒత్తిడిని పెంచుతున్నాయి. ప్రభుత్వం నుంచి మంజూరయ్యే నిధులు అందక కార్యదర్శులు అవస్థలు పడుతున్నారు. ఆర్థికపరమైన అంశాలతో కూడిన విధులను నిర్వహించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

**మునుగోడులో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మునుగోడు మాజీ ఎంపీపీ పోలగోనీ సత్యం అన్నారు.. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు.ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్య గౌడ్,గురుజ నరసింహ,మాదగొని నరేందర్,మారగోని అంజయ్య , బొడ్డు నాగరాజు, నకరికంటి యాదయ్య ,గురిజ రామచంద్రం , గుంటోజు వెంకటాచారి, దేసిడి యాదయ్య గౌడ్,మాధగోని రాజేష్, ఈదులకంటి కైలాస్, అయితగోని విజయ్, పంతంగి స్వామి, పోలగోని ప్రకాష్ , జాజుల స్వామి ,గజ్జెల బాలరాజు గౌడ్,అనంత సాయి, నపాల్గొన్నారు.



# రైతులు పశువుల ఎరువు వాడాలి : వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** రైతులు అధికంగా ఎరువులు వాడడం వల్ల భూమి యొక్క సారం తగ్గుతుందని మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ అన్నారు.. మండలంలోని పులిపలుపుల గ్రామంలో నానో డీఏపీ వాడిన రైతు గోపగోని పద్మ పొలంలో రైతులకు అవగాహన కల్పించారు. వాన కాలంలో సాగు చేసిన పత్తి పంట యాజమాన్య పద్ధతులపై ఎరువుల పురుగుమందుల యజమాన్యంపై యూరియాకు బదులుగా నానో యూరియా నానో డీఏపీ వాడాలని రైతులకు సూచించారు.. వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ, రైతులు ఖమ్మంపాటి వెంకటయ్య, సైదులు, భిక్షం, సత్తయ్య, నాగయ్య, లింగస్వామి, వెంకన్న పాల్గొన్నారు.

# ఘనంగ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా శంకరపల్లి ప్రధాన చౌరస్తా లో నివాళులు అర్పించిన బీజేపీ శంకరపల్లి నాయకులు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికారానికై పోరాటం చేసిన పరాక్రమవంతుడు. కులవ్యవస్థ, భూస్వామ్య దోపిడిపై గర్జించిన వీరుడు. మొఘల్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడు. గెరిల్లా యుద్ధ వ్యూహాలతో మొఘలులను గజగజవణికించిన యోధుడు. బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కృషి చేసిన కృషీవలుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. బీజేపీ నాయకులు, సేవ ఫౌండేషన్ వ్యస్థాపక అధ్యక్షులు నరేష్ కుమార్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న మొట్టమొదటి బహుజన వీరుడు.. నాటి పాలకుల నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడు.. వర్గ–జాత్యుల వ్కైవిధ్యాలు అధిగమించి బహుజన సంక్షేమానికి నిజమైన పురోగతిని సంకేతం చేసిన ధీరుడు అని అన్నారు. నరేశ్ కుమార్ ,అన్న కుమారుడు శ్రీనిశాంత్, రచించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందించారు.

అనంతరం చౌరస్థలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బీజేపీ నాయకులు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్. నరేష్ కుమార్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సోషల్ మీడియా కో–కన్వీనర్ మధు మోహన్ రెడ్డి గుండ్ర, శంకరపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిసోల్ల వెంకటేశ్, మాజీ అధ్యక్షులు బీర్ల సురేష్, మాజీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు జయరాం రెడ్డి, చేకూర్త కృష్ణ రెడ్డి, నరేగూడెం నరసింహ రెడ్డి, ఏనుగు నరసింహ రెడ్డి, అనిశెట్టి సురేష్ మరియు సేవ ఫౌండేషన్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా బూడిద లింగయ్య జన్మదిన వేడుకలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు..జిల్లా మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రైతుభాంధవుడుకరెంటు కిష్టన్న ఐదవ వర్ధంతి



**అమనగల్లు క్రైమ్ మిర్రర్:** కల్వకుర్తి మాజీ శాసనసభ్యులుదివంగత ఎడ్మా కిష్టారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా అమనగల్లు పట్టణంలో సీనియర్ నాయకులు గుత్తిబాలస్వామిఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగామాజీ శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు పత్యనాయక్ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రసిడెంట్ చుక్కనిరంజన్ గౌడ్ వైస్ ప్రసిడెంట్ పూసలభాస్కర్ యూత్ వింగ్అధ్యక్షులుదేరంగుల వెంకటేష్ బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్సి సెల్ ప్రసిడెంట్ లండంయాదయ్ ఎస్టీ సెల్ ప్రసిడెంట్ రమేష్ నాయక్ విటాయ్యపల్లిరమేష్,కుద్దుస్ మణిపాల్ మల్లేష్ రావుఫ్, వడ్డె జంగయ్యతదితరులు పాల్గొన్నారు

# మోకిల తాండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆట సామాగ్రి అందజేత

**వర్త్య బాబు నాయక్**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** ప్రాథమిక పాఠశాల మోకిల తాండలో సోమవారం గ్రామ యువజన నాయకుడు వర్త్య బాబు నాయక్ విద్యార్థులకు విద్యాసంబంధమైన మరియు క్రీడా సంబంధమైన వస్తువులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అన్ని మౌళిక వసతులను సమకూర్చుతానని తెలియజేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తండాకు అలాగే అమ్మానాన్నలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువజనులు పాల్గొన్నారు



# వ్యవసాయక అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం

**ప్రైవేట్ డీలర్లు అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు**

**అంతరాష్ట్ర సరిహద్దు కాలేశ్వరం వద్ద పటిష్ట పర్యవేక్షణద**

**ఇతర రాష్ట్రాలకు యూరియా తరలించకుండా తనిఖీలు ముమ్మరం**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులతో జిల్లాలో యూరియా లభ్యత తదితర అంశాలను గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు తనకు మండల వారిగా స్టాకు వివరాలపై నివేదిక ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సహకార సంగం, మార్క్ ఫెడ్, ప్రైవేటు డీలర్లు అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడితే పోలీస్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అధికంగా యూరియా కొనుగోలు చేసిన రైతుల వివరాలతో అధికంగా విక్రయించిన దుకాణాల జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. అంతరాష్ట్ర సరిహద్దు కాళేశ్వరం వద్ద పటిష్ట పర్యవేక్షణ చేయాలని యూరియా ఇతర రాష్ట్రాలకు తరలించకుండా పటిష్టమైన తనికీలు చేయాలని తెలిపారు. రైతులు ఆధుర్తా పడొద్దని సరిపోను నిల్వలున్నాయని తెలిపారు. అవసరం



మేరకు తీసుకోవాలని, ముందస్తుగా తీసుకుని నిల్వ పెట్టుకోవడం వల్ల కొరత వచ్చే ఆవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ కిరణ్ ఖరే, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముని విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**గాంధీ విగ్రహాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి**

**ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ**





**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని వెంటనే మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయాలని ఆర్యవైశ్య మహాసభ నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బచ్చు రామకృష్ణ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ జూలూరు రమేష్ బాబు లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదట పట్టణంలోని వాసవి మాత దేవాలయంలో సమావేశమై అక్కడినుండి ఆర్డీవో కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. బానిసత్వంలో మగ్గుతున్న దేశ పౌరులకు స్వేచ్ఛ వాయువులు అందించేందుకు స్వతంత్ర పోరాటం జరిపి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అన్నారు. అందరి కోసం పనిచేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. రమేష్ బాబు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం బాధాకరమన్నారు. ప్రభుత్వం అక్టోబర్ రెండవ తేదీ వరకు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో జనార్దన్ రెడ్డికి ఆర్యవైశ్య మహాసభ నాయకులు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా దోషులను కఠినంగా శిక్షించాలని, విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణ సంఘం అధ్యక్షుడు వాసా శేఖర్, మండల శాఖ అధ్యక్షుడు గంధం ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గంప శీను, అదనపు కార్యదర్శిచిగుళ్ల పల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి రాజయ్య, వెల్దండ శాఖ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, వంగూరు శాఖ అధ్యక్షుడు మేడిశెట్టి సురేష్, చారకొండ కార్యదర్శి పరమేష్, డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షుడు బీచనీ బాలకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్, వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ కార్యదర్శి సంబు ముత్యాలు, కోశాధికారి జూలూరు విరేష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య నాయకులు గందె రవి, పాపిశెట్టి వెంకటేశ్వర్లు, కంది ప్రవీణ్, మా చిట్టి అశోక్, నారాయణ రాజు, గుబ్బ కిషన్, కల్వ ఆంజనేయులు, సంబు తరుణ్, అప్పాయిపల్లి శ్రీనివాస్, ఆకుతోట రవికుమార్, గోవింద శ్రీనివాస్, సామల నరసింహ, జూలూరు ప్రకాష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కిరాణం అసోసియేషన్, డిగార్డిగేటర్స్ అసోసియేషన్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆందోళనకు మద్దతు మహాత్మా గాంధీ విగ్రహ ధ్వంసం పై ఆర్యవైశ్య పట్టణ, మండల, డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనకు కాంగ్రెస్, బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి ఆర్డీవో కార్యాలయం వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహం అక్కడే ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, రేష్మా బేగం, బిజెపి పట్టణ అధ్యక్షుడు బాబీ దేవ్, జిల్లా నాయకులు రవి గౌడ్, శేఖర్ రెడ్డి, కృష్ణ గౌడ్ తదితరులు మద్దతు ప్రకటించడంతోపాటు విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి

- అంబేడ్కర్ ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్సే.
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని దాన్ని అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి అంబేద్కర్ గారిని రాజ్యాంగాన్ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ చేసిన చేస్తున్న కుట్రలను బయటపెట్టాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అంబేద్కర్ వాదులను కోరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఒక వర్గం మెప్పుకోసం అత్యధిక సార్లు సవరించి అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని 1962లో భారత పార్లమెంటుకు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్ గారి పై నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి అంబేద్కర్ గారికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఎన్నికల్లో ఓడగొట్టి అడుగడుగునా అవమానించిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ గారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్,35(ఏ),మైనారిటీ కమిషన్, వక్ఫ్ బోర్డు లాంటి అంశాలు లేవని అన్నారు. 1975లో భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చేర్పించి అంబేద్కర్ గారిని అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ గారి మీద అంత ప్రేమ ఉంటే 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ప్రకటించి ఎందుకు ప్రధానం చేయలేదని ప్రశ్నించారు. 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాకనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు భారతరత్న ప్రధానం చేసి వారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఆవిష్కరించి అంబేద్కర్ గారు పుట్టిన, చదివిన, మరణించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అంబేద్కర్ గారికి అరుదైన గౌరవం ఇచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26 రోజును రాజ్యాంగ దినోత్సవంగా అధికారికంగా జరిపించి అంబేద్కర్ గారి జయంతిని ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసి ప్రపంచ విజ్ఞాన దినోత్సవం గా ప్రకటింపజేసిన ఘనత కూడా మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు.అందుకని దేశంలోని మేధావులు విద్యావంతులు అంబేద్కర్ వాదులు ఈ విషయాలను గమనించి రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని నెత్తిన పెట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని కుట్రలను అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని అన్నారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**చండూరు, క్రైమ్ మిర్రర్:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని సోమవారం చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో చండూరులో ఘనంగా నిర్వహించారు. చండూరు గౌడ పెద్దలు, గౌడ గీత కార్మికులు,యువత భారీ బైక్ ర్యాలీ తో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... సామాన్య ప్రజల పక్షాన కత్తి పట్టి చరిత్రను తిరగరాసిన వీరుడు... 17 వ శతాబ్దంలో మొఘలులు, జమీందార్ల నిరంకుశ పాలనపై.. అన్ని కులాల వారిని ఏకం చేసి... గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసి బహుజన రాజ్యాని స్థాపించిన మహనీయుడు, మహా యోధుడు అయిన మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.. అందరం పాపన్న గారి ఆశయాలతో ముందుకు సాగాలి అని అన్నారు. అలాగే ఈ సందర్భంగా చండూరు గౌడ గీత కార్మికులు ప్రస్తుతం తాళ్లు ఎక్కుతున్న వాళ్ళు(పథకానికి అర్హత వయస్సు:18 నుండి 65 సంవత్సరాల వయస్సు) అందరికీ 10 లక్షల పోస్ట్ ఆఫీసు పథకం తన సొంత ఖర్చులతో ఇస్తాను అని ప్రకటించడం జరిగింది... అలాగే చనిపోయిన ప్రతీ గౌడ కుటుంబానికి చనిపోయిన రోజు 25 కిలోల బియ్యం బస్తా సొంత ఖర్చులతో ఇప్పిస్తాను అని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

## తేరటుపల్లిలో ఘనంగా బీరప్ప బోనాలు

**గట్టుప్పల్, క్రైమ్ మిర్రర్:** గట్టుప్పల మండలం తెరటుపల్లి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీరప్పకు బోనాలు తీశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జి క్యామ మల్లేష్ మాట్లాడుతూ ఆ బీరప్ప స్వామి గ్రామ ప్రజలను గట్టుప్పల మండల ప్రజలు రాష్ట్ర ప్రజలు అందరిని సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ బీరప్ప స్వామిని వేడుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ జడ్పిటిసి కర్నాటి వెంకటేశం,మాజీ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, తేరటుపల్లి మాజీ ఎంపిటిసి గొరిగె సత్తయ్య, కెవైసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ,కెవైసీసీ జిల్లా అధ్యక్షుడు రావుల ఐలయ్య కురుమ, మరియు పెద్ద కురుమ బండ నరేందర్ సెల్లోజి బండ యాదయ్య, కురుమ సంఘం అధ్యక్షుడు మలిగే జంగయ్య అచ్చిన రాములు బండ శ్రీకాంత్ మల్లిగే మల్లేష్ కురుమ కుల పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు..

**జిల్లా వ్యాప్తంగా విస్తతంగా వాహనాల తనిఖీలు.**

**అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ..**

**మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు..**




**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఇటీవల రాత్రివేళల్లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికి న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ &డ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు..ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు, బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా,225మంది మృతిచెందగా, 526 మంది గాయపడ్డారని వివరించారు.ఇందులో 150 ద్విచక్ర వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు



# రామడుగు లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**రామడుగు, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న అని పంజాల జగన్మోహన్ గౌడ్ సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రామడుగు మండలం కేంద్రాలతో పాటు వెంకట్రావుపల్లి ,లక్ష్మీపూర్ గుండి,గోపాలరావుపేట, మోతే, కొరటపల్లి, గ్రామాలలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఆయన సందర్భంగారామడుగు మండలం గౌడ సంఘ అధ్యక్షులు కత్తి మధు మాట్లాడుతూ సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్‌లు, భూస్వా ముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీ కరించుకొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరా టాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు



బండారి భువన్ గౌడ్, పూరేళ్ళ మనోజ్ కుమార్ గౌడ్, అనుపురం వెంకటేష్ గౌడ్, పూరేళ్ళ శ్రీకాంత్ గౌడ్, పంజాల జగన్ మోహన్ గౌడ్, మడ్డి మనోజ్ గౌడ్, పూరేళ్ళ రాజశేఖర్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, గుర్రం శ్రీకాంత్ గౌడ్, మూల శ్రీనివాస్ గౌడ్, పొన్నం మల్లేశం గౌడ్,అనుపురం శ్రీనివాస్ గౌడ్, మూల వెంకటేష్ గౌడ్, బత్తిని శ్రీను గౌడ్, అనుపురం శ్రీను గౌడ్, అనుపురం వీరయ్య గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు...

## ఫోటోగ్రఫీతో అద్భుతాలు సృష్టిస్తున్న- తేజ గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఆగస్టు 19 దినోత్సవం ప్రపంచ ఫోటోగ్రఫీ ఫోటోగ్రాఫర్లు జరుపుకునే రోజు తన సొంత గ్రామం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల్ మాదగోని వెంకటేశం గౌడ్ (తేజ ) ఇప్పటికే ఎన్నో అవార్డులను కైలాసం చేసుకొని చేసుకున్నారు రాష్ట్రాలు జిల్లాలు మండలాలు ఫోటోలు తన కెమెరాలు బంధించి మన ముందుకు ఎన్నో చిత్రాలను తీసుకువచ్చినటువంటి మన మాధగోని వెంకటేష్ గౌడ్ జమ్ము కాశ్మీర్ ఆగ్రా విశాఖపట్నం అరకు తెలంగాణ గాంధారి ఎన్నో గ్రామీణ ప్రాంతాలు తిరిగి మంచు ప్రదేశాలు ఎన్నో ఫోటోలను తన కెమెరాలు .తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ సహకారంతో రవీంద్రభారతిలో ఫోటో ఎగ్జిబిషన్ రాబోయే కొన్ని రోజుల్లో ఎగ్జిబిషన్లో ఫోటోలుతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తానని తేజ గౌడ్ అన్నారు అదేవిధంగా భువనగి యాదాద్రి జిల్లాలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఎగ్జిబిషన్ తెలంగాణ ఫోటో అండ్ వీడియో సంక్షేమ సంఘం కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపిడిఓ ప్రమోద్ కుమార్ ను సన్మానించిన మైనార్టీ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఎంపీడిఓ అధికారి ప్రమోద్ కుమార్ ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా, మైనార్టీ నాయకులు ప్రమోద్ కుమార్ ని శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రమోద్ కుమార్ అధికారి ప్రజలకు సేవ చేసి ఇంకా మంచిపేరుతెచ్చుకొని పై అధికారిగా ప్రమో షన్ తెచ్చుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యండి రహీం షరీఫ్,యుసుప్ ఖాన్ అడ్డు,అర్షాద్ వాజిద్ అలీ ఖాన్ జూబెర్ పరుక్ తబరేష్, హైమధ్, షరీఫ్, తదితరులుపాల్గొన్నారు

## కూసుకుంట్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

సంస్థాన్ మండల బీఆర్ఎస్ నాయకులు



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనుచరులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కింది స్థాయి నుంచి పైకి వచ్చి మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ది అని బీఆర్ఎస్ నేతలు బహిరంగ చర్చకు సిద్ధమంటూ సవాల్ విసిరారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేస్తేనే రూ. 572 కోట్లు వచ్చాయని చెప్తున్నారని, ఆ నిధుల కోసం కృషి చేసింది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. ఇప్పుడు అధికారంలో ఉండి కూడా 20 నెలలుగా అభివృద్ధి ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి వెన్నుపోటు పొడిచి రాజగోపాల్ రెడ్డి దగ్గరకు వెళ్లినవారు, ఇది పరిస్థితి మళ్లీ మీకు రావచ్చని మండిపడ్డారు.మళ్లీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తిరగనివ్వమని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు.

## కౌన్సెలింగ్ పద్ధతిలో జిపిఓలకు ఆర్డర్లు ఇవ్వాలని కలెక్టర్ కి వినతి



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు నేతృత్వంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ ని వారి చాంబర్లో కలిసి నూతనంగా ఎన్నికైన గ్రామ పాలన ఆఫీసర్లకు ప్రాధాన్యతనిస్తూ క్లస్టర్లు ఇవ్వాలని కోరినారు. వికలాంగులైన వారికి భార్యాభర్తలు ఇరువురు ఉద్యోగులైన (స్పౌజ్)అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.కౌన్సిలింగ్ పద్ధతి ద్వారా జిల్లాలో గ్రామ పాలన ఆఫీసర్లకు ఆర్డర్స్ ఇవ్వాలని కోరారు.కలెక్టర్

జీపీవో లుగా వస్తున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. తప్పకుండా కౌన్సిలింగ్ పద్ధతిలో పోస్టింగ్స్ ఇస్తామని అన్నారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ ని కలిసిన వారిలో బంక కృష్ణయ్య ధరావత్ భాస్కర్ రాజారత్నం పద్దం వెంగళరావు బంక భాస్కర్ వాంకుడోత్ వెంకన్న రాంబాబు తదితరులు ఉన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలకు స్థలం కేటాయించాలి

కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘం నాయకులు



**సంస్థాన్ నారాయణపురం:, ఆగష్టు 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించేందుకు మండల కేంద్రంలో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ గిరిజన సంఘం నాయకులు కరెంటు బిక్షపతి నాయక్,రాజు నాయక్ సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం అద్దె భవనంలో అసౌకర్యాల మధ్య నడుస్తున్న గిరిజన ఆశ్రమ పాఠశాలకు సొంత భవన నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని వినపత్రంల పేర్కొన్నారు.స్థలం కేటాయించిన వెంటనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తో భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని బిక్షపతి నాయక్ అన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

గుండాలలో పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

**గుండాల క్రైమ్ మిర్రర్ :యాదాద్రి భువనగిరి జిల్లా :** తెలంగాణలోని బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, ఎంపీడీవో దేవేందర్ రావు అన్నారు.. మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి దేవాలయం వద్ద మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదన్నారు.ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సూదగాని రామచంద్రయ్య గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, గిరికత్తుల శ్రీనివాస్ గౌడ్, గిరికత్తుల బాలరాజు గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.







# గణేష్ ఉత్సవాల ఏర్పాట్లకు చర్యలు చేపట్టండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలంటు మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేసిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మీర్పేట్ శాఖ అధ్యక్షులు చిల్లంపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉత్సవ సమితి సభ్యులు. వినాయక చవితి సమీపిస్తున్నందున వినాయక చవితి ఉత్సవ ఏర్పాట్లకు కావాల్సిన గణేష్ విగ్రహాలు తేవడానికి అలాగే నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం లేకుండా రోడ్లపై గుంతలు పూడ్చివేయడం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు వినాయకుల దర్శించుకునే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లను చేయాలంటూ మున్సిపల్ అధికారులకు వినతిపత్రం రూపంలో కోరడం జరిగిందని ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కన్వీనర్ కీసర గవర్ధన్ రెడ్డి, కో కన్వీనర్ కోడూరు సోమేశ్వర్, ప్రధాన కార్యదర్శి భీంరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కీసర హరినాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు జంగా రెడ్డి, గోపి చారీ, గాజుల మధు, కాశీరాం యాదవ్, బాణాల దేవేందర్, కార్యదర్శులు కృష్ణారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాంగోపాల్, దామోదర్ రెడ్డి.

# అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి...

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** శ్రావణమాసంలో జరుపుకునే బోనాల పండుగ సందర్భంగా సుంకిశాల గ్రామంలో అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్లతో ఎంతో దైవభక్తితో బోనాలు శ్రీ రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించడం జరిగింది. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తాజా మాజీ సర్పంచ్ భాషి పాక రామన్న కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు చిన్న పెద్ద అందరూ ఎంత భక్తిశ్రద్ధతో పూజలు నిర్వహించారు.



# బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసిన శివారెడ్డి మిత్రబృందం

**బాలానగర్, ఆగస్టు18 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డికి జాతీయ స్థాయిలో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ను ఆగస్ట్ 15 రోజు గోల్కొండ కోటలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న సందర్భంగా సోమవారం బాలనగర్ ట్రాన్స్పోర్ట్ యజమాని శివారెడ్డి, నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ ఆర్ కే రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల మొక్కని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన మాట్లాడారు. ఎస్.ఐ నుండి ఏసీపీ వరకు అనేక హెూదాలో అనేక ప్రాంతాలలో పనిచేసిన అనుభవంతో శాంతి భద్రతల కాపాడటం విషయంలో



వెనకడుగు వేయలేదని అన్నారు. అలాగే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ శివాలయం మాజీ చైర్మన్, కుక్కల రాము ముదిరాజ్, తుల్జా భవాని బట్టల షాప్ యజమాని బాల్రాజ్‌దపాల్గొన్నారు.

# ఆపదలో చేయూత...సీఎం సహాయనిధి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 18 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ వాసులు ఎన్. సంజీవ్ కుమార్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఎం.ఎన్.జ్ఞే ఇంస్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 5,00,000 లక్షల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 5,00,000/- (అయిదు లక్షల రూపాయలు ) సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరి పత్రాలను ఎన్. సంజీవ్ కుమార్ కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి




అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి ఫామ్‌హౌస్ పేకాటపై శివచౌదరి ఘాటు వ్యాఖ్యలు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బంధువులు నిర్వహిస్తున్న పేకాట శిబిరాన్ని కాపాడేందుకు అధికార యంత్రాంగం, మీడియా ఎందుకు మౌనం వహిస్తోంది? అంటూ కాంగ్రెస్ యువనేత శివచౌదరి మండిపడ్డారు. ఎమ్మెల్యే వియ్యంకుడు తులసిరావు పేరుతో నడుస్తున్న ఫామ్‌హౌస్ నుంచే పేకాట దందా సాగుతున్నా, ఆయన పేరును మీడియాలో రానీయకుండా వారి పై వత్తిడి తీసుక వస్తూ అడ్డుకోవడం వెనుక ఎవరి హస్తం ఉందని ప్రశ్నించారు. అదేవిధంగా పేకాట ఫాంహౌస్ ను సీజ్ చేపిస్తున్నారా లేదా సూటిగా అడిగారు. ఎమ్మెల్యే క్యాంప్‌ఆఫీస్‌కు కూతవేటు దూరంలోనే ఉన్న ఈ ఫామ్‌హౌస్‌పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, మీడియా సమావేశం నిర్వహించకపోవడం గట్టిగా అనుమానం రేకెత్తిస్తోందన్నారు. ఎమ్మెల్యే అధికారాన్ని కాపాడేందుకే ఈ నాటకం జరుగుతోందా? లేక బంధువుల దందాను కాపాడేందుకా ? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ నవీన్‌రావు తండ్రి కొండలరావు ఫోటోను మొదటి రెండు గంటలు దాచిపెట్టి, తరువాత సోషల్ మీడియాలో లీక్ చేయడం వెనుక కూడా పెద్ద పన్నాగమే ఉందని శివచౌదరి ఆరోపించారు. బీఆర్ఎస్ లో ఆధిపత్య పోరులో కొందరిని అడ్డుకోవడానికే కావాలనే కొండలరావును మీడియా ముందు బలి



చేశారా? లేక నిజంగానే ఇరికించారా ? అని వ్యాఖ్యానించారు. పేకాటలో పట్టుబడిన ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌పై కూడా శివచౌదరి అనుమానం వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసిమెలిసి పనిచేస్తున్న కార్పొరేటర్‌ను ఇరికించటం వెనుక ఎవరి ఆట ఉందో ప్రజలు బాగా గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అనుచరుడి కోసం ప్రత్యర్థి వర్గ కార్పొరేటర్‌ను బలి చేశారా ? అని దుమ్మెత్తిపోశారు. మీడియాకు ఫోన్ చేసి అసలు నిర్వాహకుల పేర్లు బయటకు రానీయకుండా అడ్డుకున్నది ఎవరు? కూకట్పల్లిలో ప్రజలు పేకాట రాయుళ్ల బారిన పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం ఎందుకు నోరు మెదపడం లేదు ? ఈ దందా ఇలాగే కొనసాగితే ప్రజలే బహిరంగంగా సమాధానం అడుగుతారని శివచౌదరి హెచ్చరించారు.



# బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (క్రైమ్ మిర్రర్) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్పల్లిలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి చేసిన మేలు భావితరాలకు తెలియాల్సి ఉందని బహుజనుల కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

# మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (క్రైమ్ మిర్రర్) :** మొఘల్ సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి బహుజన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు గోల్కొండ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి తూర్పు కమాన్ వద్ద గల ఆయన విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, ముసలి బాలరాజ్, వినయ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్తిగౌడ్, స్వరూప గౌడ్, రమణ, జ్యోతి పాల్గొన్నారు.



# వినాయక చవితి నవరాత్రులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**కూకట్ పల్లి, ఆగస్ట్ 18 (క్రైమ్ మిర్రర్) :** వినాయక చవితి నవరాత్రులు సమీపి స్తున్న వేళ శాంతి భద్రతల పరిరక్షణకు కూకట్ పల్లి పోలీసులు సిద్ధమవుతున్నారు. కూకట్ పల్లి సీఐ వెంకటసుబ్బయ్య భద్రతా ఏర్పాట్లపై ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మండపాల సంఖ్య పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకుని, అన్ని కమిటీలను ముందుగానే అప్రమత్తం చేస్తూ సీఐ, స్వయంగా భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ సీఐ వెంకటసుబ్బయ్య అధ్యక్షతన ముందస్తు వినాయక చవితి శాంతి సమావేశం వివిధ మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు తోకలసి నిర్వహించారు. ఈ సమావేశంలో, వినాయక చవితిఉత్సవాలను ప్రశాంతంగా, శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని, నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని, ముఖ్యంగా మండ పాల నిర్వాహకులు పోలీసులతో సహక రించాలని సీఐ వెంకటసుబ్బయ్య కోరారు. ముఖ్యంగా మండపాల ఎత్తు, పొడవు, వెడల్పు, విగ్రహాల పూర్తి సైజును పోలీసులకు ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో హాజరైన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మండపాల నిర్వాహకులు పోలీస్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, పండుగ వేళ ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యుత్ పనులను అనుభవజ్ఞులైన



ఇంజినీర్లచే నిర్వహించాల్సిందిగా, షార్ట్ సర్క్యూట్ల నివారణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. మండపల వద్ద నూనె దీపాలు వెలిగించినపుడు ఎలాంటి ప్రమాదం జరగకుండా.. అవసరమైన ఏర్పాట్లు ఉంచాలని సూచించారు. మండ పాల వద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు, మత్తు పదార్థాలు, జూదం, డీజే సిస్టమ్ను వాడరాదని, తప్పనిసరిగా సీసీటీవీ కెమె రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కూకట్ పల్లి సిఐ వెంకట సుబ్బారావు కి, ఎస్సై చంద్రశేఖర్ కి అధికారులకు జనపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ శ్రీధర్ రావు, జి ప్రసాద్, ఉత్తం చౌదరి, సూర్యనారాయణ, వినాయక యూత్ కమిటీ సభ్యులు నందు, రిత్విక్, రోహిత్, సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే సమస్యలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ లో న్యూ తిరుమల నగర్ కాలనీలో పర్యటించి కాలనీలోని డ్రైనేజీ సమస్యలు మరియు రోడ్ల సమస్యలను పరిశీలించి అతి తొందరలోనే వాటికి పరిష్కారం చూపుతామని కాలనీవాసులకి హామీ ఇచ్చిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా బోయపల్లి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రోడ్లు, డ్రైనేజీ సమస్యలు కాలనీవాసులు ఎదుర్కొంటున్నారని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలనలో ఖచ్చితంగా ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతానని



తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యూ తిరుమల నగర్ కాలనీ ప్రెసిడెంట్ రఘువర్ధన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కృష్ణకుమార్, వెంకట్ రెడ్డి, ముత్యం రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సాగంటి మంజులకు "పద్మ చక్ర అవార్డు"

**హనుమకొండ, ఆగస్టు 18(క్రైమ్ మిర్రర్):** హనుమకొండ గోపాలపురానికి చెందిన లెక్చరర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పెయింటింగ్ ఆర్టిస్ట్ ఐన డాక్టర్ సాగంటి మంజులకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు హాస్య నటులు మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక "పద్మ చక్ర-2025 అవార్డు" ని హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఆదివారం సాయంత్రం అందించారు... 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా సంగీత, సాహిత్య, సామాజిక, విద్య, చిత్ర కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మంజులకు ఈ అవార్డు ని ఇవ్వడం సంస్థ కు గర్వకారణం అని, తన వల్ల చాలా మంది చిన్నారులు చిత్ర కళలో రానిస్తున్నారని, తెలుగు సాహిత్యం లో తనదైన శైలి లో కవితలు రాసి చైతన్య పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉపాధ్యాయ విద్య కళాశాలలో ఎందరో ఉపాధ్యాయులను తయారు చేస్తున్న మంజులకు అవార్డు ఇవ్వడం సంతోషమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు అభినందించారు... మంజుల మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషిస్తూ, సమాజం పట్ల, కళల పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ప్రోత్సాహిస్తున్న సంస్థ బాధ్యులకు, బాబు మోహన్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు...

# సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన సర్దార్ పాపన్న ఆశయ సాధన కోసం మన అందరం కృషి చేయాలని తెలిపిన మాజీ కార్పొరేటర్ దిండు భూపేష్ గౌడ్. చందన చెరువు కట్టపై గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి 375వ జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి ఎనలేనిదని పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన పోరాటం చేసిన మహనీయుడని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, జంగయ్య గౌడ్, నరసింహ గౌడ్, మోహన్ గౌడ్, శివ గౌడ్, రవి గౌడ్, రమేష్ గౌడ్, సంతోష్ గౌడ్, ఆనంద్ గౌడ్, లతా శేఖర్ గౌడ్, బిక్షపతి గౌడ్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

